**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ)</u>**

**<u>కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.</u>**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 01.10.2025**

**<u>మలేసియా బృందానికి స్వాగతం పలికిన సిఆర్డిఏ అధికారులు</u>**

అక్టోబర్ 1 నుంచి 5 వరకు ఐదు రోజులపాటు రాజధాని అమరావతిలో పర్యటించేందుకు మలేసియా బృందం అమరావతికి చేరుకుంది. బృందంలోని సభ్యులైన మలేసియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు వైబి తువాన్ గణపతిరావు వీరమన్, మలేసియా- ఆంధ్ర బిజినెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సతీశరావు వేంకటేశలం బుధవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ ఐఏఎస్ గారు, సిఆర్డిఏ ఆఫీస్ మేనేజ్మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు గారు, సిఆర్డిఏ కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, డిప్యూటీ డైరెక్టర్ & దక్షిణాసియా ఇన్వెస్ట్మెంట్ ఇన్‌ఛార్జ్ ఎం. సిద్ధార్థ వర్మ మలేసియా ప్రతినిధులకు బొకేలు ఇచ్చి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అమరావతిలో అడుగుపెట్టిన మలేసియా ప్రతినిధులకు సిఆర్డిఏ సిబ్బంది సాంప్రదాయ పద్ధతిలో తిలకం దిద్ది స్వాగతం పలికారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!




# అమరావతికి మలేషియా బృందం

**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** రాజధాని అమరావతిలో మలేషియా ప్రతినిధి బృందం పర్యటించనుంది.. ఇందులో భాగంగా బృందంలోని సభ్యులైన మలేసియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు వైబి తువాన్ గణపతిరావు వీరమన్, మలేసియా- ఆంధ్ర బిజినెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సతీశరావు వేంకటేశలం బుధవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. గురువారం నుంచి ఈనెల 5వ తేదీ వరకు రాజధాని నిర్మాణాలను పరిశీలించి అధికారులతో సమావేశమవుతారు. విజయవాడ చేరుకున్న మలేషియా ప్రతినిధి బృందానికి సీఆర్డీఏ అదనపు కమిషనర్ అమిలినేని భార్గవ్ తేజ, ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, కమ్యూనికేషన్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జీ రామరాజు, డిప్యూటీ డైరెక్టర్, దక్షిణాసియా ఇన్వెస్ట్మెంట్ ఇన్‌ఛార్జ్ ఎం సిద్ధార్థ వర్మ మలేసియా ప్రతినిధులకు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అమరావతిలో అడుగుపెట్టిన మలేసియా ప్రతినిధులకు సీఆర్డీఏ సిబ్బంది సాంప్రదాయ పద్ధతిలో తిలకం దిద్ది ఆహ్వానించారు.



A Malaysian delegation on a five-day visit to Amaravati from October 1 to 5 to explore avenues of cooperation in various sectors with AP government | EXPRESS

# Malaysian team keen on multi-sector partnerships

*Continued from page 1*

According to sources, the Malaysian team has evinced interest in areas such as skill development, social welfare models, and trade partnerships that mutually benefit both. The team is expected to tour key areas in Amaravati Capital Region to study its growth potential and future prospects.

The Malaysian delegation's visit comes at a crucial time when the State government is actively seeking international partnerships to accelerate the capital region development, officials said.